మద్రాసురాష్ట్ర కౌలురేట్లబిల్లు రైతాంగానికొక విజయం

***

లోపాలు సవరించి సమగ్రశాసనం చేయవలసిన ఆవశ్యకత

మద్రాసు ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కౌలుదార్ల (న్యాయమైన కౌలు రేట్ల) బిల్లు తమిళనాడు రైతుసంఘం అధ్వర్యాన నడుస్తున్న రైతు ఉద్యమానికి, ప్రజాస్వామిక శక్తులకు గొప్ప విజయం. గత 12 సంవత్సరాలుగా తమిళనాడు రైతుసంఘం న్యాయమైన కౌలురేటు నిర్ణయించాలని ఆందోళన చేస్తూవచ్చింది. అందుకు అనేక పోరాటాలను నడిపింది.

1952 లో తంజావూరు కౌలుదార్ల, పాలేర్ల రక్షణచట్టం తమిళనాడు రైతు ఉద్యమం సాధించిన తొలి విజయం.

1955 సంవత్సరారంభంలో కౌలుదార్ల తొలగింపు నిషేధపు బిల్లుద్వారా రైతు ఉద్యమం రెండవ విజయం సాధించింది.

ప్రభుత్వం ప్రకటించిన యీ కౌలు రేట్ల బిల్లులో కొన్ని లోపాలను తొలగించవలసి ఉన్నప్పటికీ, పండించే పంటలలో నూటికి 75నుండి 80 వంతుల వరకు కౌలుదార్లు చెల్లించుకుంటున్న ప్రస్తుత పరిస్థితులలో ఇది చాలా పురోగమనమేనని చెప్పాలి.

తమిళనాడులోని అన్ని ప్రాంతాల్లోను, అన్ని రకాల పంటలకు, పండిన పంటలో నూటికి 60 వంతులు కౌలుదారుకే చెందాలని బిల్లులో వుంది. ఇంతవరకు ఈ క్రింది నిబంధన అన్నాయి:

నిబంధన

(అ) నీటిఊట ప్రదేశాలలో కౌలుదారే పంపులద్వారా గాని, యితర స్థానాలద్వారా గాని నీరు తోడి సాగుచేస్తే నికరపంటలో నూటికి 70 వంతులు కౌలుదారుకు చెందుతుంది.

(ఆ) యజమానే పంపుసెట్టు పెట్టిన సందర్భంలో, విద్యుచ్ఛక్తిద్వారా అయిన ఖర్చులు కౌలుదారు భరించిన సందర్భంలో కౌలుదారుకు నూటికి 65 వంతులు చెందాలి.

(ఇ) పంపుసెట్ యజమాని పెట్టి ఇంజను ఖర్చులు కౌలుదారు భరిస్తే కౌలుదారుకు 67½ వంతులు చెందాలి.

కౌలుదారు చేసుకునే పైపంటలవల్ల వచ్చే ఫలసాయం గడ్డి గాదములతో కౌలుదారుకే చెందాలి.

భూస్వాములు ఈ చట్టంలో చెప్పిన ప్రకారం కౌలురేటు వసూలు చేసుకోవడం తప్పితే ఇంకేవిధమైన ఫలసాయాలు పొందరాదు భూములు దున్నించడం వగైరా పనులు చేయించుకోరాదు.

అతివృష్టి, అనావృష్టి వలవగాని మరే కారణాలచేతగాని ప్రభుత్వం రెమిషన్ యిస్తే, ఆ పంట కాలానికి సంబంధించిన రెమిషన్ పూర్తిగానాని నిష్పత్తి ప్రకారంగాని కౌలుదారుకు ఖచ్చితంగా యివ్వాలి.

పంటలు పాడైనకాలంలో రెమిషన్ కన్నా అనేకచోట్ల యిప్పుడు కౌలుదారుకు దానిని ఇవ్వకపోగా మగతాలు ఖచ్చితంగా వసూలు చేస్తున్నారు.

కౌలుదారు పంట పండించిన తొలి సంవత్సరం పంటద్వారా ఏమీ ఆదాయం రానిపక్షంలో భూస్వాములు ప్రభుత్వానికి చెల్లించవలసిన అన్ని రకాల పన్నులు, నీటితీరువా వగైరా చెల్లించుకోవలసి ఉంటుంది. అంతేగాని, కౌమందుకు మగతా చెల్లించవలసిన అవసరం ఉండదు.

ప్రస్తుతం యిలాగాక పండిన తొలిపంటలో కౌలుదార్లు మగతాలు చెల్లించుకోవలసి వస్తున్నది.

బిల్లులో పేర్కొన్న దానికన్న మగతా తక్కువగా ఉన్నచోట్ల తక్కువగా ఉన్నదే అమలు జరగాలి.

లోపాలు

బిల్లులో ఇన్ని అభివృద్ధికర సూచనలున్నప్పటికీ అన్నిరకాల కౌలుదార్లకు న్యాయంచేసేనిబంధనలుఅందులోలేవు. 1955 సంవత్సరారంభంలో చేసిన కౌలుదార్ల తొలగింపు నిషేధపు బిల్లును సరిగా అమలుచేయక పోవడమే దీనికి కారణం. వేదభళ్ళీ వివాదాల విచారణకు నియమించబడిన ఉద్యోగులు సత్వర విచారణలోను, న్యాయం కల్గించడంలోను ఆసక్తి చూపడంలేదు.

ఇటీవల తీసిన సాగు లెక్కలు, మిరపకాయలు, తమలపాకులు, పండ్లు, పూలతోటలు, పసుపు, అల్లం, ఉల్లిపాయలు, వేరుశనగ, పొగాకు, పత్తి, చెరకు, కొబ్బరి, మామిడి, జీడిమామిడి, అరటి, పనస, ఆముదం, నువ్వులు, ఆవాలు, కందులు, పెసలు, మినుములు, ఉలవలు, అలసందలు, వరి, రాగి, జొన్న, సజ్జ, మొక్కజొన్న, వరగు, సామ, కొర్ర, అండు, కుడుదు, వాలు, తెనె, పాలు, పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, కోళ్ళు, గుడ్లు, ఉన్ని, పట్టు, చేపలు, రొయ్యలు, ఎండుచేపలు, ఎండుమిరపకాయలు, ఎండుతమలపాకులు, ఎండుఉల్లిపాయలు, ఎండుఅల్లం, ఎండుపసుపు, ఎండుమిరియాలు, ఎండుఆముదం, ఎండుకొబ్బరి, ఎండుఖర్జూరం, ఎండుద్రాక్ష, ఎండుఅరటి, ఎండుపనస, ఎండుఉసిరి, ఎండుమామిడి, ఎండుజీడిమామిడి, ఎండుపుచ్చకాయ, ఎండుగుమ్మడి, ఎండుఆవాలు, ఎండుకందులు, ఎండుపెసలు, ఎండుమినుములు, ఎండుఉలవలు, ఎండుఅలసందలు, ఎండుఅల్లి